గురువారం
26 మార్చి 2026
సంపుటి: 02 సంచిక:363
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

## అమెరికాకు ఇరాన్ ప్రత్యేక కండీషన్లు

నష్టపరిహారం చెల్లించాలన్న ఇరాన్
తమ డిమాండ్ల జాబితాను పంపిన ఐఆర్‌జీసీ



2 లో

# దేశంలో స్థిరంగా ఇంధన భద్రత

### భారత్‌కు త్వరలో మరిన్ని నౌకలు వస్తాయి
### ప్రతిపక్ష పార్టీలకు కేంద్రం భరోసా
### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్షం భేటీ
### యుద్ధంపై కేంద్రానిది మూగప్రేక్షక పాత్రన్న కాంగ్రెస్




న్యూఢిల్లీ, : భారతదేశ ఇంధన భద్రత స్థిరంగా ఉందని, అదనపు సరకుతో నౌకలు వస్తున్నాయని కేంద్ర అన్ని రాజకీయ పార్టీలకు భరోసా ఇచ్చింది. అమెరికా, -ఇరాన్ యుద్ధం కారణంగా ఇంధన సరఫరా లపై ప్రభావం చూపుతున్న ప్రపంచ ఉద్రి క్తతల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తిన అన్ని ఆందోళనలను కేం ద్రం పరిష్కరించిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. పశ్చిమ ఆసియా పరిస్థితిపై చర్చించ డానికి ప్రభుత్వం బుధవారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ ప్రాంగణంలో అఖిలపక్ష

వివరాలు2లో..




## పశ్చిమాసియాలో ఉధృతంగా యుద్ధం

### ఇజ్రాయెల్, ఇరాన్‌లో 26వ రోజూ కొనసాగిన దాడులు
### ఇరాన్‌లోని అల్‌బ్రోజ్ ప్రావిన్స్‌పై క్షిపణుల దాడి.. 18 మందికి గాయాలు
### టెహ్రాన్‌పైకి 4 లక్షల మంది రిజర్విస్టులను పంపనున్న ఇజ్రాయెల్
### ఇరాక్‌లోని అన్బార్‌లో దాడి.. 7 మంది మృతి, 13 మందికి గాయాలు
### ఇరాన్‌పై 15,000 బాంబులు వేశామన్న ఇజ్రాయెల్

టెహ్రాన్/బాగ్దాద్/బీరుట్, మార్చి 25 : అమెరికా- -ఇరాన్ మధ్య యుద్ధం 26వ రోజూ కొనసాగింది. బుధవారం కూడా ఇరాన్, ఇజ్రాయెల్ ఒకరిపై ఒకరు వైమానిక, క్షిపణులు, డ్రోన్ల దాడులు చేసుకున్నాయి. ఇజ్రాయెల్ టెహ్రాన్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా వైమానిక దాడులతో విరుచుక పడింది. మరోవైపు, ఇరాన్ ప్రతీకార చర్యగా గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా, ఇజ్రాయెల్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఇరాన్‌తో యుద్ధానికి 4 లక్షల మంది రిజర్విస్టులను పిలిపించడానికి ఇజ్రాయెల్ ఆమోదం ప్రభుత్వం తెలిపింది. కార్యాచరణ అవసరాలకు అనుగుణంగా సౌలభ్యాన్ని కల్పించడానికి ఒక గరిష్ట పరిమితిని నిర్దేశిస్తుందని సైన్యం తెలిపింది. మరోవైపు రియాద్, తూర్పు ప్రాంతంపై ఇరాన్ ప్రయోగించిన రెండు డ్రోన్లను సౌదీ అరేబియా అడ్డుకుంది. మొత్తం 11 డ్రోన్లను కూల్చి వేసిందని సౌదీ అరేబియా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దక్షిణ లెబనాన్‌లోని మజ్దల్ జౌన్, ఖలీలాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. దక్షిణ లెబనాన్‌లోని మజ్దల్‌జౌన్ పట్టణంపై రెండు ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరగ్గా, టైర్ జిల్లాలోని ఖలీలా పట్టణాన్ని లక్ష్యంగా చేసుకుని మరో దాడి జరిగింది. బీరూట్‌లోని హిజ్బుల్లా కమాండ్ సెంటర్, ఇంధన కేంద్రాలపై కూడా ఇజ్రాయెల్ వైమానిక దాడులతో పేట్రేగిపోయింలెబనాన్‌లో

వివరాలు2లో..

### పశ్చిమ గోదావరి జిల్లాలో అభివృద్ధి పనులకు
## సీఎం చంద్రబాబు అనుమతి



అమరావతి: పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాప్రతినిధులతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవి, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు బొమ్మిడి నాయకర్, అంజిబాబు, పితాని, అరిమిల్లి, బొలిశెట్టి, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు. వివిధ సర్వేల ద్వారా వచ్చిన నివేదికలను ప్రజాప్రతినిధులు.. చంద్రబాబుకు అందించారు. ప్రభుత్వ పథకాల అమల్లో ఎక్కడా ఇబ్బంది రాకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు అనుమతి ఇచ్చారు. ఉంగుటూరు పీహెచ్‌సీని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మార్చేందుకు అంగీకరించారు. తణుకులో రూ.28 కోట్లతో విజయవాడ-విశాఖ రోడ్డు మరమ్మతులకు ఆమోదం తెలిపారు. పది ఎకరాల్లో తణుకు ఆటోనగర్ నిర్మాణానికి పచ్చజెండా ఎర్రకాలువ, ఏలూరు కాల్వలపై వంతెనల నిర్మాణానికి సీఎం అంగీకారం ఆచంటలో వశిష్ఠ నదిపై రూ.110 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం నరసాపురంలో రూ.25 కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుకు సుముఖత ఉండి కెనాల్, కలువపూడి సహా వివిధ కాల్వలపై బ్రిడ్జి, రోడ్డుకు అంగీకార 10 ఎకరాల్లో భీమవరం డంపింగ్ యార్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ యనమదుర్రు మేజర్ డ్రైన్‌కు అప్రోచ్ రోడ్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు.

## సర్దుపోటు కొనసాగుతుంది

### విద్యుత్ రేట్లలో మార్పు లేదు టారిఫ్ ఆర్డర్ విడుదల చేసిన ఎపిఇఆర్‌సి




అమరావతి : విద్యుత్ వినియోగదారులకు సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్‌పిపిసిఎ) కొనసాగనున్నాయి. ట్రూఅప్, టారిఫ్ భారాలు మోపకపోయినా ఇంధన సర్దుబాటు భారాన్ని మాత్రం కొనసాగిస్తోంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ టారిఫ్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ఇన్‌ఛార్జి ఛైర్మన్ పి వెంకటరామరెడ్డి, ఎపిఇఆర్‌సి కార్యదర్శి కృష్ణ, జాయింట్ డైరెక్టర్ రమణయ్యశెట్టి కర్నూలులో బుధవారం విడుదల చేశారు. ఏ వినియోగదారులకూ టారిఫ్ పెంపు లేదని, 2024-25 ట్రూఅప్ ఛార్జీల భారాన్ని కూడా నివారించామని తెలిపింది. అయితే ఇంధన సర్దుబాటు మాత్రం కొనసాగుతుందని వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో విధించిన ఇంధన సర్దుబాటు ఛార్జీలను వసూలు చేస్తామని ఎస్‌పిడిసిఎల్, సిపిడిసిఎల్ వసూలు చేయడం ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ గ్యాప్ కొంత తగ్గించుకుంటామని తెలిపాయి. కొన్నేళ్ల నుంచి వినియోగదారుల నుంచి ప్రతినెలా ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ఎలాంటి విచారణ నిర్వహించకుండానే యూనిట్‌కు 40 పైసలకు మించకుండా వసూలు చేసిన విషయం తెలిసిందే. ఇక నుంచి ఈ 40 పైసలకు పరిమితం కాకుండా ఎంతైనా పెంచి వసూలు చేసుకోవచ్చునని ఇటీవల నియంత్రణ మండలి ఉత్తర్వులు విడుదల చేసింది. విద్యుత్ టారిఫ్ పెంపుదల లేదని చెప్పినా వినియోగదారులకు ఈ సర్దుబాటు ఛార్జీల భారం మాత్రం పడుతుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో డిస్కమ్‌లు ప్రతిపాదించిన రూ.17,508.17 కోట్ల రెవెన్యూ లోటును రూ.15,790.57 కోట్లకు అనుమతి ఇచ్చింది. ఈ లోటును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని

వివరాలు2లో..

## అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి



### పంట నిల్వ చేసుకునేందుకు ప్రాసెసింగ్ ప్లాంట్ కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయాలి
### అరటి కి కనీసం గిట్టుబాటు ధర 12 వేలు రూపాయలు ఇవ్వాలి
### ధరల స్థిరీకరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలి : రాష్ట్ర పిసిసి చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి

కడప : పంట నష్టపోయిన అరటి రైతుల ను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. బుధ వారం కడపకు వచ్చిన వైఎస్ షర్మిల రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి

## 28న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

అమరావతి : రాష్ట్ర అసెంబ్లీ ఈ నెల 28న (శనివారం) ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటి ఫికేషన్ విడుదల చేశారు. ఈ సమావేశంలో సిఆర్‌డిఎ-2014కు సవరణ చేసి, అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ తీర్మానం చేయనున్నారు. అనంతరం ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. అమరావతికి

వివరాలు2లో..




## ఆలయాల పునర్జీవానికి కృషి





### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
### రామతీర్థం గిరిప్రదర్శన రహదారి వర్చ్‌వల్‌గా ప్రారంభం

నెల్లిమర్ల : రాష్ట్రంలో ఆలయాల పునర్జీవానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి కొణిదల పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రామతీర్థం నీలాచలం (బోడికొండ) చుట్టూ గిరి ప్రదర్శన కోసం రూ.3.40కోట్ల గ్రామీణ ఉపాధిహామీ నిధులతో 3.7 కిలోమీటర్ల మేర కొత్తగా నిర్మించిన గిరివలయం బిటి రహదారిని పవన్ కల్యాణ్ బుధవారం అమరావతినుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీరాజ్, సాస్కి నిధులు సుమారు రూ.40కోట్లతో 22 ప్రధాన ఆలయాల వద్ద అభివృద్ధి పనులను మంజూరు చేశామన్నారు. రామతీర్థం గిరి

వివరాలు2లో..

## సోనియాగాంధీకి అస్వస్థత

### సర్ గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స



న్యూఢిల్లీ, : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సోనియా గాంధీ మంగళవారం అర్ధరాత్రి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూ ప్ తెలిపారు. ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతుందన్నారు. కడుపు, మూ త్రనాళానికి సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నా మన్నారు. వాతావరణం, కాలుష్యం ప్రభావం చూపడం వల్లే ఆస్తమా సమస్య స్వల్పంగా పెరిగి ఉండొచ్చన్నారు. అందుకు సంబంధించిన పరీక్షలు చేస్తున్నామన్నారు. తల్లి అనారోగ్యం కారణంగా రాహుల్ గాంధీ కేరళ పర్యటన రద్దయ్యింది. ఆయన స్థానం లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కోజికోడ్‌లో ప్రచారం చేస్తారు.

## అమెరికాకు ఇరాన్ ప్రత్యేక కండీషన్లు

టెహ్రాన్, : కాల్పులను ఆపే చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ అత్యంత కఠినమైన షరతులను అమెరికా ముందు పెట్టింది. గల్ఫ్‌లో అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ పూర్తిగా మూసివేస్తేనే చర్చలకు సిద్ధమని స్పష్టం చేసింది. ఈ మేరకు అమెరికాకు చెందిన ప్రముఖ మీడి యా సంస్థ 'వాల్ స్ట్రీట్ జర్నల్' తన కథనం లో వెల్లడించింది. ఇరాన్‌లో ఇటీవల బలపడిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కారప్స్ (ఐఆర్‌జీసీ) ఈ చర్చల వైఖరిని నిర్దేశిస్తున్న ట్లు ఈ నివేదిక పేర్కొంది. ఇరాన్ కేవలం సైనిక స్థావరాల మూసివేతతోనే సరిపెట్టలే దుతమపై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దా డుల వల్ల జరిగిన నష్టానికి పూర్తి పరిహారం చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య ప్రస్తుతం ప్రత్యక్ష చర్చలు జరగడం లేదు. పశ్చిమాసియాలోని మధ్యవర్తుల ద్వారా ఇరు దేశాలు పరోక్షంగా తమ సందేశాలను ఇచ్చిపుచ్చుకుంటు న్నా యి. ఈ నేపథ్యంలో ఇరాన్ తన డిమాండ్ల జాబితాను పంపింఅయితే, ఇరాన్ పెడుతున్న ఈ షరతులు 'హాస్యాస్పదంగా, అవా స్తవికంగా' ఉన్నాయని అమెరికా అధికారులు.. వాటిని కొట్టిపారేసినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. ఇరాన్ ఇంత కఠిన వైఖరితో ఉండటంతో ఇరు దేశాల మధ్య సయోధ్య కుదరడం గతంలో కంటే మరింత కష్టతరం కావచ్చని అరబ్, అమెరికా అధికారులు అభిప్రాయపడుతు న్నారు. ఇరాన్ డిమాండ్లతో చర్చలకు దిగుతుండటంతో దౌత్యపరమైన మార్గాలు మరింత సంక్లిష్టంగా మారాయిఇరాన్ ప్రధాన డిమాండ్లు ఇవే..గల్ఫ్‌లోని అమెరికా సైనిక స్థావరాలన్నీ మూసివేయాలి.మాపై జరిగిన దాడులకు అమెరికా, ఇజ్రాయెల్ నష్టపరిహారం చెల్లించాలి.వ్యూహాత్మకమైన హోర్ముజ్ జలసంధిపై తమకు నియంత్రణ ఇవ్వాలి. సూయజ్ కెనాల్ తరహాలో ఈ మార్గం గుండా వెళ్లే నౌకల నుంచి రుసుం వసూలు చేసే అధికారం కల్పించాలి.

## దేశంలో స్థిరంగా ఇంధన భద్రత

**మొదటి పేజి తరువాయి**

సమావేశాన్ని నిర్వహించింది. రక్షణ మంత్రి రాజ్నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశానికి హోంమంత్రి అమిత్‌షా, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, పెట్రోలి యం మంత్రి హర్దీప్ పూరి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా, రాజీవ్ రంజన్ (లలన్) సింగ్‌తో పాటు ఇతర నాయకులు హాజరయ్యారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ముకుల్‌వాస్నిక్, తారిఖ్ అన్వర్, సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, సమాజ్వా దీ ఎంపీ ధర్మేంద్ర యాద వ్, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా పాల్గొన్నారు. సమావేశం అనంతరం మంత్రి మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లా డుతూ, ఇంతటి కీలక తరుణంలో సమావే శం ఏర్పాటు చేయాలన్న చొరవను ప్రతిపక్ష నాయకులు అభినందించారని తెలిపారు.చమురు, గ్యాస్ సరఫరా రావాణా మార్గాల్లో ఏర్పడే అంతరాయాలను ఎదుర్కోవడానికి భారత్ సన్నద్ధతతో సహా పలు కీలక అంశాల పై కేంద్ర ప్రభుత్వం సవివరమైన వివరణలు ఇచ్చిందని రిజిజు చెప్పారు. అన్ని పార్టీల నాయకులు, యుద్ధం, దాని ప్రభాంపై పరిస్థితి తీవ్రతను గుర్తించి, కేంద్ర ప్రభుత్వా నికి మద్దతుగా నిలుస్తామని చెప్పా యన్నా రుఅయితే అఖిలపక్ష సమావేశంలో పాల్గొ న్న కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు తారిఖ్ అన్వర్ మాత్రం అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెరికా– యుద్ధంలో పాకిస్థాన్ మధ్యవర్తి పాత్ర పోషి స్తుండగా, భారత్ మాత్రం ఇప్పటికీ మూగ ప్రేక్షక పాత్రకే పరిమితమైందని అన్వర్ సమావేశంలో ప్రస్తావించినట్లు సమాచారం. అన్వర్‌తో ఏకీభవించారుఈ సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు పలు ప్రశ్నలు లేవనెత్తాయని, ఈ ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నిర్దిష్టమైన, సంతృప్తికరమైన సమాధానాలు రాలేదని ఆయన తెలిపారు. పశ్చిమ ఆసి యాలోని పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో ప్రసంగించిన అనం తరం ఈ అఖిలపక్ష సమావేశం జరిగింది.

## 28న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

**మొదటి పేజి తరువాయి**

చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, చట్టపరమైన ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం చేసిన సూచన మేరకు ఈ తీర్మానాన్ని చేసి పంపుతున్నట్లు చెబుతున్నారు.

## కర్నూలులో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి



కర్నూలు క్రైం : కర్నూలులో ఒకే ప్రాంతంలో చోటుచేసుకున్న వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం చెందారు. తొలుత జరిగిన ఘటనలో ఒకరు మృతి చెందగా, ఆ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతుండగా జరిగిన మరో ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత పడ్డారు. హెడ్ కానిస్టేబుల్ సహా నలుగురికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం... కర్నూలు నగరంలోని చెన్నమ్మ సర్కిల్ సమీపంలో జాతీయ రహదారిపై హంద్రీ వంతెనపై తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో కర్నూలు పట్టణానికి చెందిన శేఖర్ (25)ను వేగంగా వచ్చిన గుర్తు తెలియని లారీ ఢకొని వెళ్లిపోయింది. దీంతో, శేఖర్ అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా చేరుకొని ఆ ప్రమాదంపై పోలీసులు విచారణ చేస్తున్న సమయంలో గ్రానైట్ లోడుతో అతివేగంగా దూసుకొచ్చిన లారీ అక్కడ ఉన్న వ్యక్తులను, పార్క్ చేసి ఉన్న మోటార్ సైకిళ్లను బలంగా ఢకొట్టింది. ఈ ఘటనలో శరీన్ నగర్‌కు చెందిన బండారి కన్నా (23), గుర్తుతెలియని మరో వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రఫీక్‌తోపాటు నలుగురికి గాయాలయ్యాయి.

# ఆలయాల పునర్జీవానికి కృషి

**మొదటి పేజి తరువాయి**

ప్రదర్శనకు వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించడానికి రూ.3.40 కోట్లతో ఈ రహదారిని మంజూరు చేశామని తెలిపారు. మన సంస్కృతిని పరిరక్షించేందుకు, సంప్రదాయాలను కాపాడేందుకు, ఆలయాల పవిత్రతను రక్షించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయాల వద్ద సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రాంనారాయణరెడ్డి మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధితోపాటు, ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ గా రూపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ధూపదీప నైవేద్య పథకం, కామన్ గుడ్ ఫండ్, శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆలయాల అభివృద్ధికి, నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతీ దేవాలయాన్ని అభివద్ధి చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5వేల ఆలయాల్లో భజన మండళ్ల నిర్మాణానికి దేవాదాయశాఖ ద్వారా నిధులు మంజూరయ్యాయని



చెప్పారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ రామతీర్థం అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తామని చెప్పారు. రామతీర్థంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, రామతీర్థం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం మాధవి, విజయనగరం ఎంఎల్‌ఎ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్‌వర్మతో పాటు కూటమి నాయకులు కందిచంద్రశేఖర్, చనుమల్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సర్దుపోటు కొనసాగుతుంది

**మొదటి పేజి తరువాయి**

వెల్లడించింది. ప్రభుత్వం భరిస్తామన్న రూ.15,790.57 కోట్లలో 2024-25కు సంబంధించిన ట్రూఅప్ రూ.638.68 కోట్లు ఉంది. వాణిజ్య వినియోగదారుల నుంచి యూనిట్‌కు రూ.12.25లను రూ.9.95లకు తగ్గించింది. కుటీర పరిశ్రమలకు లోడ్ పరిమితిని 10 హెచ్‌పి నుంచి 20 హెచ్‌పికి పెంచింది. సుమారు 22 లక్షల మంది వినియోగదారులకు డిబిటి కింద ఉచితంగా లేదా రాయితీ టారీఫ్ ఉంటుందని ప్రకటించింది. రెన్యూవబుల్ ఎనర్జీ పరికరాల తయారీని ప్రోత్సహించే సోలార్ మాడ్యూల్ తయారీ పరిశ్రమకు ప్రత్యేక క్యాటగిరిని తీసుకొచ్చింది. వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్స్, ప్రింటింగ్ ప్రెస్ వినియోగదారులను వాణిజ్య కేటగిరి నుంచి పారిశ్రామిక కేటగిరికి మార్చింది. పౌల్ట్రీ ఫారాల్లో క్యాప్టివ్ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ల కోసం యూనిట్‌కు రూ.5.85 టారీఫ్‌తో ప్రత్యేక సబ్ మీటర్‌ను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చింది. సమయ ఆధారిత (టైం ఆఫ్ డే) వేళల ధరలు మార్చేందుకు,

సోలార్ రూఫ్ టాప్ వినియోగదారులకు నాన్ టెలిస్కోపిక్ పద్ధతిలో బిల్లింగ్ చేసేందుకు, గ్రీన్ పవర్ కేటగిరి తొలగించడానికి డిస్కమ్‌లు ప్రతిపాదనలను తిరస్కరించింది. విద్యుత్ ప్రమాదాలపై ఫిర్యాదులు చేసేందుకు డిస్కమ్‌లు, ట్రాన్స్‌కో తమ వెబ్‌సైట్‌లలో ప్రత్యేక సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించింది. వాట్సాప్ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేసే సదుపాయం తీసుకురావాలని తెలిపింది.డిస్కంల లాగా ఏ ప్రయివేటు కంపెనీలూ సేవలు అందించలేవని ఎపిఇపిడిసిఎల్ డైరెక్టర్ టివి సూర్య ప్రకాష్ తెలిపారు. అర్ధరాత్రి అయినా డిస్కంల సిబ్బంది వినియోగదారులకు సేవలు అందించేందుకు పని చేస్తున్నాయన్నారు. కమిషన్ సూచనలు పాటించి ఉత్తమ సేవలు అందిస్తామని తెలిపారు. సిపిడిసిఎల్ డైరెక్టర్ టివిఎస్ఎన్ మూర్తి, ఎస్‌పిడిసిఎల్ పి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ.. కమిషన్ సూచనల మేరకు ముందుకు వెళ్తామన్నారు. టారిఫ్ విడుదల కార్యాక్రమంలో ఎపిఇఆర్‌సి జాయింట్ డైరెక్టర్ డి.రమణయ్యశెట్టి, కమిషన్ సెక్రటరీ పి.కృష్ణ పాల్గొన్నారు.

# అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి

**మొదటి పేజి తరువాయి**

వ్యానులో అరటి గెలలు వేసుకొని ర్యాలీగా కడప కలెక్టరేట్ కు చేరుకున్నారు. పంట నష్టపో యిన అరటి రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడారు. నిన్న పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని కసునూరు గ్రామంలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నానన్నారు. రైతులు తమ దఅష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించడం జరిగిందన్నారు. అకాల వర్షానికి అరటి తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. మన రాష్ట్రంలో అరటి 70 నుంచి 80 లక్షల వరకు పండిస్తున్నారని తెలిపారు. 58 శాతం రాయలసీమ నుండి అరటి పండుతోందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లేక కొట్టుమిట్టాడుతు న్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టన్ను 26 వేల రూపాయలు పలికిన అరటి ఈరోజు 6 వేల రూపాయల కన్నా తక్కువగా పడిపోయిందన్నారు. దేశంలోనే మన రాష్ట్రంలో బెస్ట్ క్వాలిటీ అరటి పంట సాగు అవుతుందని, ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేసుకుంటారన్న నమ్మకంతో రైతులు అరటి పంటను పండించారన్నారు. ప్రస్తుతం రేటు పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారన్నారు. రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు లేక ప్రాసెసింగ్ ప్లాంట్ లు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేయడంతోపాటు మార్కెటింగ్ సపోర్ట్ కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అరటికి కనీస గిట్టుబాటు ధర 12 వేల రూపాయలు కల్పించాలన్నారు. ధరల స్థిరీ కరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలన్నారు.అసలు జగన్ మోహన్ రెడ్డి మా టార్గెట్ కానే కాదు : షర్మిలవైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి అన్నారు. పులివెందుల అరటి రైతులతో కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ ప్లాంట్ పూర్తిగా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. దానికి జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ .... 2023లో పులివెందులలో ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభించాలని చెప్పుకుంటున్నారన్నారు. ఆయన చెప్పిన మాటల్లో నిజం లేదన్నారు. అసలు నిజం ఏమిటంటే 2024 మార్చి 11న ఎన్నికల కోడ్ వచ్చే ముందు ప్రాసెసింగ్ ప్లాంట్ పనులు పూర్తిగా కాకపోయినా జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు. ఏదైనా చెప్పితే అందులో నిజం ఉండాలన్నారు. కుటుంబ వ్యవహారాలు, ఆస్తులకు సంబంధించిన విషయం గురించి మా తల్లి విజయమ్మ ఎవరు మాట్లాడకండి అని చెప్పినా కూడా వైసిపి మాట్లాడుతుందని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని, మీరు మమ్మును టార్గెట్ చేస్తూ మాట్లాడితే మేము టార్గెట్ చేస్తామని సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి. విజయ జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, నియోజకవర్గ ఇన్చార్జ్ లు ధ్రువ కుమార్ రెడ్డి, ఇర్ఫాన్, శివ మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజరు సుశీల్ కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మాయాన అర్హమతుల్లా ఖాన్, నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, పాలగిరి శివ, పార్టీ నాయకులు పాల్గన్నారు.

# పశ్చిమాసియాలో ఉధృతంగా యుద్ధం

**మొదటి పేజి తరువాయి**

రాత్రిపూట జరిగిన వైమానిక దాడుల పరంపరలో, బీరూట్‌లోని హిజ్బుల్లా కమాండ్ సెంటర్‌పైనా, ఆ గ్రూపునకు చెందిన గ్యాస్ స్టేషన్లపైనా ఇజ్రాయెల్ వైమానిక దళం దాడి చేసిందని సైన్యం తెలిపింది. ఆ ప్రాంతానికి కొత్తగా ఖాళీ చేయాలనే హెచ్చరికలు జారీ అయిన నేపథ్యంలో, బీరూట్ దక్షిణ శివారులోని ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. ఇరాన్‌లోని అల్‌బ్రోజ్ ప్రావిన్స్‌పై క్షిపణులు దాడి చేయడంతో కనీసం 18 మంది గాయపడ్డారుఅంతేకాదు ఈ క్షిపణి ఒక నివాస భవనాన్ని కూడా ఢీకొట్టింది. ఇరాక్‌లోని అన్బార్‌లో ఇరాన్ దాడిలో ఏడుగురు భద్రతా సిబ్బంది మృతి చెందారు. 13 మందికి గాయాలయ్యాయి. ఇరాన్ క్షిపణి దాడి తర్వాత విద్యుత్ మౌలిక సదుపాయాలకు నష్టం జరగలేదనని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇరాన్ జరిపిన బాలిస్టిక్ క్షిపణి దాడి కారణంగా తమ మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టమూ జరగలేదని ఇజ్రాయెల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ తెలిపిందికువైట్ వాయు రక్షణ దళం బుధవారం ఉదయం పలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్లను అడ్డుకుంది. దాడుల నేపథ్యంలో సంబంధిత అధికారులు జారీ చేసిన భద్రతా, రక్షణ



సూచనలను ప్రతిఒక్కరూ పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఆర్మీ ఎక్స్‌లో తెలిపిందిఇరాన్‌లోని 3 వేల లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులయుద్ధం ప్రారంభమైన ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇప్పటి వరకు ఇరాన్‌పై 15,000 బాంబులు వేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ మేరకు మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ మాట్లాడుతూ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి తమ సైన్యం 15 వేల బాంబులను ఇరాన్‌పై ప్రయోగించామని వెల్లడించారు. ఇరాన్‌లోని 3,000 లక్ష్యాలపై దాడులు చేసినట్లు తెలిపారు. అయితే ఇరాన్‌పై దాడిని ఐదు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు రోజుల క్రితం సంచలన ప్రకటన చేశారు.

### బడ్జెట్‌పై మాట్లాడే

# అర్హత బీఆర్ఎస్‌కు లేదు

### అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




హైదరాబాద్, : రాష్ట్రంలోని పేదల సంక్షేమం గురించి అసెంబ్లీలో వినడానికి ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులకు మనసు లేదని, అందుకే బడ్జెట్ సమాధానం వినకుండా సభ నుంచి పారిపోయారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధ వారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.'గత పాలకులు మాయమాటలు చెప్పి, ప్రజల్లో భ్రమలు కల్పించి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామని ఓట్లు వేయించుకున్నారు. కానీ, పదేళ్ల అధికారంలో ఏ ఒక్క పేదవాడికి ఇల్లు కట్టించి ఇవ్వకుండా వారిని గాలికి వదిలేశారు' అని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న ఉన్నత లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అదే స్ఫూర్తితో నేడు తమ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని గుర్తుచేశారుబడ్జెట్ ప్రతులను చింపి, చెవిలో పెట్టుకుని వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బడ్జెట్ కేటాయింపుల గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. 'పేదలు ఇల్లు కట్టుకుని ఆత్మగౌరవంతో బతకడం విపక్షాలకు ఇష్టం లేదు. బడ్జెట్లో నిధులు తగ్గించామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ఏకంగా రూ. 22,500 కోట్లు కేటాయించాం' అని స్పష్టం చేశారహౌసింగ్ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పనులు వేగవంతం చేసేందుకు గతంలో లాగా నెలల తరబడి వేచిచూడకుండా, వారానికోసారి బిల్లులు చెల్లించేలా నిక్కచ్చిగా ఆదేశాలు జారీ చేశామన్నారు. 'ఇల్లు కట్టండి.. బిల్లు తీసుకోండి' అనే నినాదంతో లబ్ధిదారులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నామని, ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ పేదల కోసం వెనకడుగు వేయలేదన్నారుఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకానికి నిధులు సిద్ధంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణం ఇంకా వేగవంతం కావాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. ఇప్పటివరకు లబ్ధిదారులకు చెల్లించిన బిల్లులు రూ. 5,000 కోట్లు దాటలేదని, ఎమ్మెల్యేలందరూ తమ నియోజకవర్గాల్లో పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.నిర్మాణాలు ఎంత వేగంగా జరిగితే, అంత త్వరగా నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదన్న ఆశయంతో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఎన్ని కోట్ల రూపాయలైనా వెచ్చించడానికి సిద్ధంగా ఉందని తెలిపారుపెద్దఎత్తున గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి.గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో పెద్దఎత్తున ఉత్పత్తి చేయాలన్న ఆలోచనలు రాష్ట్ర ప్రభుత్వం ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలన చేస్తుందన్నారు. బుధవారం అసెంబ్లీలో సోలార్ పవర్‌పై ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యుల ప్రశ్నలకు భట్టి విక్రమార్క సమాధానమిచ్చారుప్రస్తుతం రాష్ట్రంలో గృహ ఉపయోగ, వ్యవసాయ రంగానికి సంబంధించి 81 గ్రామాల్లో ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 38,216 గ్రామాలు, 16,078 వ్యవసాయ పంప్ సెట్‌లకు సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారుగృహ ఉపయోగ రూఫ్ టాప్ సోలార్ కింద పీఎం సూర్య ఘర్ ప్రభుత్వ బిజిలీ కింద 40, 349 గృహాల్లో టు కే సామర్థ్యం రూట్ ఆఫ్ సోలార్ ఏర్పాటు చేశామన్నారు. వ్యవసాయ సేవలు కింద పీఎం కుసుమ్ కాంపోనెంట్స్ కింద 7.5 కిలోవాట్ హై రైజ్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా 16,708 వ్యవసాయ సోలార్ పంపుసెట్లు ఏర్పాటుచేసినట్టు వివరించారు.

## పొగాకు వేలం ప్రారంభం

పొదిలి (మార్కాపురం జిల్లా) : పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వశ్రీ బుధవారం సందర్శించి కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది పొగాకు నాణ్యత బాగుందని, గిట్టుబాటు ధర వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు ఏమైనా ఉంటే వారితో చర్చిస్తామన్నారు. ప్రారంభ ధర మంచి నాణ్యత ఉన్న పొగాకుకు కేజీ రూ.250 మాత్రమే ధర పలికింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రారంభ ధర తక్కువగా ఉండడంతో రైతులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. గతేడాది రూ.280 ప్రారంభ ధరతో రూ.350 వరకు గ్రేడ్ వన్ పొగాకును వ్యాపారులు కొనుగోలు చేశారు. ఈసారి ప్రారంభ ధర నిరాశజనకంగా ఉండడంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటకతో పోలిస్తే ధర పెరుగుదలలో పెద్దగా తేడా లేకపోవడం, ఈ ఏడాది పెట్టుబడులు అధికం కావడంతో గిట్టుబాటు కాదని, ప్రారంభంలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే, రాబోయే రోజుల్లో ధర మరింత తగ్గే అవకాశం ఉంటుందని ఆందోళన చెందుతున్నారు. కనీసం రూ.250 నుంచి రూ.300 వరకు ఇస్తేనే అప్పులు లేకుండా బయటపడతామని అంటున్నారు. ప్రకాశం జిల్లా కందుకూరులోని 26వ పొగాకు వేలం కేంద్రంలోనూ బుధవారం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. రైతులు 18 బేళ్లను మొదటి రోజు అమ్మకానికి ఉంచారు. కిలో రూ.250కు వ్యాపారులు కొనుగోలు చేశారు.

## ఎన్నికల రోల్స్ మ్యాపింగ్, ఫారమ్‌ల పరిశీలన పక్కాగా జరుగుతోంది

**పెరిగిన ఓటర్ల నమోదు**
**జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత**
**రాజకీయ పార్టీలతో సమగ్ర సమీక్ష సమావేశం**





ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 25: జిల్లాలో ఎన్నికల రోల్స్ మ్యాపింగ్, ఫారమ్‌ల పరిశీలన పక్కాగా జరుగుతోందని జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత అన్నారు. బుధవారం ఆమె ఛాంబర్ లో జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగేందుకు రాజకీయ పార్టీలతో సమన్వయం అత్యంత కీలకమని డిఆర్‌ఓ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఎన్నికల రోల్ డేటాను 2025 డేటాతో బూత్ లెవల్ అధికారి (దీూా) యాప్‌లో మ్యాపింగ్ చేసే ప్రక్రియ వేగవంతంగ జరుగుతోందని వివరించారు. జిల్లాలో 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేసి రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు. అలాగే గతేడాది జనవరి నుండి ఈ సంవత్సరం మార్చి 25 నాటికి సుమారు 4వేల మంది ఓటర్లగా నమోదు చేసుకున్నారని అన్నారు అందిన ఫారమ్‌లు, తిరస్కరించినవి, ఆమోదించినవి, ఎన్‌రోల్‌మెంట్ ఇన్‌క్లూజన్‌కు పంపినవి, పెండింగ్‌లో ఉన్నవి వంటి అంశాలను నియోజకవర్గాల వారీగా పార్టీల ప్రతినిధులకు వివరించారు. పెండింగ్ ఫారమ్‌లను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫామ్ ను ప్రతీ ఇంటికీ ఇవ్వడం జరుగుతోందని డి ఆర్‌ఓ చెప్పారు. ఓటు ఉన్న ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా స్థానికతను నిర్ధారిస్తూ డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను ఇక్కడ కూడా అమలు చేస్తే అసలు ఓటర్ల సంఖ్యను గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఎన్నికల రోల్స్ సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకుగా పాల్గొని, లోపాలు ఉన్నట్లయితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని డిఆర్‌ఓ సూచించారు. ఓటర్ల జాబితాల ఖచ్చితత్వం కోసం పార్టీల సహకారం అవసరమని పేర్కొన్నారు.సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని, ఎన్నికల రోల్స్ మ్యాపింగ్, ఫారమ్‌ల పరిశీలన, పెండింగ్ అంశాలపై తమ సూచనలు, అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉండే ఓటర్లలో సగానికి పైగా గ్రామాల్లో ఉండడం లేదని, వివిధ ప్రాంతాల్లో ఉంటున్నారని, ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్లు వేయడానికి వస్తున్నారని అలాంటి వారిని గుర్తించాలని పార్టీ ప్రతినిధులు డిఆర్‌ఓ ను కోరారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ప్రతినిధి పైల. శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి గొట్టాపు. వెంకట నాయుడు, బీజేపీ పార్టీ ప్రతినిధి సి. బాలాజిరావు, వైసీపీ పార్టీ ప్రతినిధి యం. ప్రకాశరావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి వంగల. దాలి నాయుడు తదితరులు పాల్గొన్నారు

## నేడు రోడ్డు మార్జిన్‌ల రోజువారీ ఆశీలు వసూలు కు బహిరంగ వేలం



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమునిపట్నం జోన్లో గల రోడ్డు మార్టిన్ లలోను, మార్కెట్ లలో రోజువారీ ఆశీలు వసూలు కు ఈ నెల 26 వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు జోనల్ కమిషనర్ ఎం.విజయ కుమార్ ఒక ప్రకటనలో తెలియచేసారు. 1-4-2026 నుండి 31-3-2027 కాలానికి గాను జీవిఎంసీ 3 వార్డు కు సంబంధించి రోడ్డు మార్జిన్ లు, లాల్ బహదూర్ శాస్త్రి మార్కెట్, కలిగొట్ల సూర్యనారాయణ మార్కెట్ అదేవిధంగా జీవిఎంసీ 1, 2 వార్డులకు సంబందించిన తగరపువలస, చిట్టివలస రోడ్డు మార్జిన్ లందు రోజువారీ ఆశీలు వసూలుకు నిర్దేశించిన దరావత్తు సొమ్ముతో బహిరంగ వేలం లో పాల్గొనవలసినదిగా జెడ్ సి తెలియచేసారు. మరిన్ని వివరాలకు జోనల్ కార్యాలయం లో సంప్రదించాలని కోరారు.ఈ నెల 31 లోగా ఆస్తి పన్నులు, కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం ఆస్తి పన్ను బకాయిలుపై విధించిన వడ్డీ పై 50 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియచేసారు. చెల్లించని బకాయిదారులపై నిబంధనల ప్రకారం చర్యలు చేపడతామని తెలియచేసారు.

# పార్వతీపురం పారిశుధ్య ప్రక్షాళన షురూ

**ప్రతి మురుగునీటి కాలువ శుభ్రపరచి తీరాల్సిందే**
**మునిసిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు పెద్ద పీట**
**పరిశుభ్రమైన వాతావరణమే ప్రజారోగ్యానికి పునాది**
**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**






ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 25 : ఎన్నో ఏళ్లుగా అపారిశుధ్యంగా ఉన్న పార్వతీపురం మురుగునీటి వ్యవస్థకు ప్రక్షాలన షురూ అయింది. పార్వతీపురం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి చొరవతో గబ్బు కొట్టే ప్రదేశాలన్నీ పరిశుభ్రంగా మారుతున్నాయి. పార్వతీపురం పట్టణ ప్రక్షాళనలో భాగంగా స్థానిక గౌడ వీధి సమీపంలో గల మురుగునీటి కాలువలోని సిల్ట్ (మట్టి) తొలగింపు పనులను బుధవారం కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అధికారులకు, పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు, మార్గదర్శకాలు జారీచేశారు. పట్టణం లోని ప్రతి మురుగునీటి కాలువను శుభ్రపరచి తీరాల్సిందేనని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు పెద్ద పీట వేస్తూ, మురుగునీటి కాలువలన్నీ శుభ్రపడేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఉద్బోధించారు. కాలువల్లో ప్లాస్టిక్ లేకుండా శుభ్రపరచాలని, పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.పట్టణంలో మురుగునీరు ఎక్కడా నిల్వ లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలువల్లో సిల్ట్ (మట్టి) తొలగింపు పనులు నిరంతరం చేపట్టాలని, డ్రైనేజీ శుభ్రత పనులు శాస్త్రీయ విధానంలో నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు ఉదయం నిర్దేశిత సమయానికే పూర్తి కావాలని, మేజర్, మైనర్ కాలువల ఇరువైపులా మొక్కలు నాటి పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. మురుగునీటి వ్యవస్థ మెరుగ్గా ఉండేందుకు ప్రజలు కూడా బాధ్యత వహించాలని, కాలువల్లో ప్లాస్టిక్, వ్యర్థాలు వేయకుండా ప్రజలు, వ్యాపారస్తులు బాధ్యత వహించాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, తొలిసారిగా హెచ్చరికలు జారీచేయాలని, అయినప్పటికీ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని తేల్చిచెప్పారు. పరిశుభ్రమైన వాతావరణమే ప్రజారోగ్యానికి పునాది అని, ఇందుకు ప్రజల సహకారం కూడా అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో మునిసిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు, పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు పరిష్కారం చూపిన డీసీ చాముండేశ్వరి




కూకట్ పల్లి ప్రజాస్వామ్యం మార్చి 25: ఎల్లమ్మ బండ భారతి విద్యాలయ స్కూల్ వద్ద ఉన్న కమ్యూనిటీ హాలు కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి వారి సొంత రాజకీయ పార్టీ ఫ్లెక్సీలు వేసుకొని సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని, మరియు యు పి హెచ్ సి సెంటర్ వద్ద పేరుకుపోయిన మట్టి వల్ల వచ్చే పేషెంట్లు మరియు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బంది అవుతుందని రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవి ఆల్విన్ కాలనీ సర్కిల్ డిసి ఛాముండేశ్వరి కి ఫిర్యాదు చేయగా. డిసి వెంటనే చర్యలు చేపట్టి అధికారులను ఆదేశించి కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న ఫ్లెక్సీలు తొలగించడం జరిగింది. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే యు పి హెచ్ సి వద్ద పేరుకుపోయి ఉన్న మట్టిని తొలగించడం జరిగింది. ప్రజావాణిలో కంప్లైంట్ ఇచ్చిన వెంటనే స్పందించి త్వరితగతిన కమ్యూనిటీ హాల్ మరియు యు పి హెచ్ సి వద్ద ఉన్న మట్టిని తొలగించినందున స్థానికులు డిసి చాముండేశ్వరి పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కమ్యూనిటీ హాలు ఎల్లమ్మబండ లో గల అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో అన్ని కాలనీల సభ్యులు డిసి కి మరియు రాజన్న టీమ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## 27న సీతారామ కళ్యాణం-నారాయణం శ్రీనివాస్



ప్రజాస్వామ్యం ,విజయనగరం

ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం శ్రీమద్రామాయణ ప్రాంగణంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీన సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని భక్తులందరూ పాల్గొనవలసిందిగా ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ కోరారు. ఈరోజు ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీరామనవమి వేడుకల ఉత్సవ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 27వ తేదీ చైత్రశుద్ధ నవమి శుక్రవారం ఉదయం 7.00 గంటలకు శ్రీ సీతారాముల వారికి స్నపన 10.00 గంటలకు శ్రీ రామతారక మంత్ర హోమం, మధ్యాహ్నం 12 గంటలకుపూర్ణాహుతి జరుగుతుందని పేర్కొన్నారు . సాయంత్రం ఐదు గంటలకు వైఖానస ఆగమానుసారముగ్రశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ప్రముఖ ఆగమముల పండితులు వైఖానస ఆగమ వాచస్పతి కీ॥ శే॥ శ్రీమాన్ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు గారి శిష్య బృందం వారిచేతిరుమల తిరుపతి దేవస్థానముల శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం వేద పండితులు, విద్యార్థుల వేద పఠనం నడుమ మరియు చైతన్య సోదరులు (విశాఖపట్టణం) వారిచసాంప్రదాయ సంగీత, సాహిత్య సమ్మేళనంతో (విశాఖపట్టణం) శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం ప్రధాన అర్చకులు గోపినంబాళ శేషాచార్యులు వారి వ్యాఖ్యానంత అంగరంగవైభవంతో అపురూపంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.28వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు శ్రీరామ పట్టాభిషేకం, సాయం త్రం ఏడు గంటలకు ఊంజల్ సేవ జరుగుతుందని అన్నారు .ఊంజల్ సేవ సమయంలో ఇవటూరి మెహర్ లత ఆధ్వర్యంలో మెహర్ మ్యూజిక్ అకాడమీ విద్యార్థులు శ్రీరామ నామ సంకీర్తనామృతంతో అలరిస్తారని పేర్కొన్నారు . శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకుని 27వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల నుండి ఎన్ సి ఎస్ సినిమా థియేటర్ వద్ద ,ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల ఎన్ సి ఎస్ ఐనాక్స్ మల్టీప్లెక్స్ వద్ద నుండి రామనా రాయ ణం శ్రీమద్రామాయణ ప్రాంగణం వరకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని భక్తులు సద్వి ని యోగం చేసు కోవాలని కోరారు .ఈ ఉత్సవంలో భక్తులందరూ పాల్గొని తరిం చాలని పిలుపునిచ్చారు విలేకరుల సమావేశంలో దేవాలయం అర్చకులు చాణక్య, మేనేజర్ శ్రీనివాసరాజు, పిఆర్‌ఓ రమణ తది తరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎస్టీ కమిషన్ చైర్మన్ వైద్య సేవలపై ఆరా

**ఆసుపత్రి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన చైర్మన్ సొళ్ల బొజ్జిరెడ్డి**



ప్రజాస్వామ్యం/?సీతంపేట, మార్చి 25: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ల బొజ్జిరెడ్డి బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో కమిషన్ సభ్యులు గుర్ల సునీత, కద్రక మల్లేశ్వరరావు, మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ పవర్ స్వప్న జగన్నాథ్ తో కలసి పాల్గొన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను తనిఖీ చేసిన చైర్మన్, రోగులకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లతో చర్చించారు.ఆసుపత్రిలోని విభాగాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, రోగుల తాకిడి పెరిగినప్పటికీ వైద్యులు మెరుగైన సేవలు అందిస్తున్నారని చైర్మన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరతతో పాటు మరికొన్ని మౌలిక వసతుల అవసరం ఉందని డాక్టర్లు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు.కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్ పార్వతిపురం మన్యం జిల్లా సీతంపేట సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయ ఆవరణలో అడవి తల్లి విగ్రహానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నల్ జగన్నాథ్, ఎస్టీ కమిటీ సభ్యులుతో కలిసి పూలమాలలు వేశారు.కార్యక్రమంలో ఎన్ టి ఆర్ అడ్వెంచర్ పార్క్ ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నల్ జగన్నాథ్, ఎస్టీ కమిటీ సభ్యులుతో తిలకించారు. పార్కులో 5డి మినీ థియేటర్లో చిత్ర ప్రదర్శన తిలకించి, బోటు షికారులో పాల్గొని పార్కు మొత్తం తిలకించి హర్షం వ్యక్తం చేశారు. గిరిజన గిరిజనేతరులకు ఈ పార్కు మంచి ఆహ్లాదాన్ని ఆనందాన్ని ఇస్తుందన్నారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఆసుపత్రి సిబ్బంది మరియు డాక్టర్లు వివరించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాము. ముఖ్యంగా ఐటీడీఏ ద్వారా అవసరమైన వసతులను కల్పించి, సిబ్బంది కొరతను తీర్చి, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సత్కారం



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమునిపట్నం గ్రామ దేవత నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు సందర్భం గా మెరుగైన సేవలు అందించిన ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు జోనల్ కమిషనర్ విజయ కుమార్ ఘనంగా సత్కరించారు. ప్రతి రోజు ఉదయం గం. 3:00 లకు విధులకు హాజరు అయ్యి మెయిన్ రోడ్ లు శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికులు పి.వెంకట లక్ష్మి, సి హెచ్.రాధ, వి.లక్ష్మి ల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమం లో మలేరియా ఇన్స్పెక్టర్ ఎస్.సూరిబాబు, సానిటరీ ఇన్స్పెక్టర్ జి .శివ, పబ్లిక్ హెల్త్ మేస్త్రి ఆర్. రవి, మరియు వార్డు పారిశుధ్య మరియు పర్యావరణ కార్యదర్శులు మనోజ్, ప్రసాద్, త్రివేణి, సురేష్ పాల్గొన్నారు.

## దేంసరాయి పాఠశాల భవనం నిర్మాణం చేయాలని విద్యార్థులు నిరసన



ప్రజాస్వామ్యం/సాలూరు మార్చి26: సిపిఎం పార్టీ సాలూరు మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిరసన కార్యక్రమం పాల్గొని నిరసన వ్యక్తం చేసిన సిపిఎం పార్టీ నాయకులు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ సాలూరు మండలం దేంసరాయి గ్రామంలో జిపిఎస్ పాఠశాల 1 నుండి 5 తరగతుల వరకు జరుగుతున్నాయి. సుమారు 45 మంది విద్యార్థులతో శిథిలమైన రేకుల షెడ్ లో పాఠశాల నిర్వహిస్తున్నారు. వర్షం వస్తే పాఠశాలకు సెలవు ఇవ్వాల్సిందే తప్పఉండడానికి వీలు లేని పరిస్థితి ఉంది, ఎటువంటి మౌలిక సదుపాయాలు లేవు. పిల్లలు తల్లిదండ్రులు పాఠశాల భవనం ఎప్పుడు కూలిపోతుందో అని భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. శిథిలవస్తులో ఉన్న పాఠశాల భవనమును తొలగించి నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ నాయకులు మర్రి చిన్న, కొర్ర పిప్పెడ మాట్లాడుతూ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని నూతన భవనం మంజూరు చేయాలని అధికారులకు తెలియజేస్తున్న పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా నూతన పాఠశాల కు భవనం మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు, మర్రి లేహిరి, లుబ్బు, అంబరు, రాజు ,కోర్ర సుబ్బారావు, మర్రి గీత తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి వినియోగంపై ఉక్కుపాదం

**బాల్య వివాహాల పట్ల కఠిన చర్యలు**
**పౌరులను జాగృతి చేసేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 25 : జిల్లాలో మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, జరిపించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే పౌరులు బాధ్యతగా వ్యవహరించేలా జాగృతులను చేయాలని, ఇందుకు ప్రత్యేక అవగాహన ( డ్రైవ్ ) సదస్సులను నిర్వహించాలని కలెక్టర్ ఉద్బోదించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి, జిల్లా రహదారి భద్రతా సమన్వయ కమిటీ, బాల్య వివాహాల నిర్మూలన చట్టం అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీసు, రవాణా, అటవీ, ఎక్సైజ్ శాఖలు జాయింట్ ఆపరేషను నిర్వహించాలని తెలిపారు. బస్సులు, రైల్వే స్టేషన్లలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలు రవాణా, విక్రయం, సరఫరా చేసేవారికి కఠిన శిక్షలు పడేలా బలమైన ఆధారాలు సేకరించాలన్నారు. గంజాయి విక్రయించినా, వినియోగించినా బెయిల్ రాకుండా బైండోవర్ కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, గంజాయి, ఇతర మత్తు పదార్థాల చెడు ప్రభావాలను వివరించాలని ఆయన ఆదేశించారు. అన్ని విద్యా సంస్థల వద్ద ఉన్న దుకాణాలను తనిఖీ చేసి మత్తు పదార్థాలు ఉంటే వెంటనే దుకాణాలను సీజ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. శాఖల వారీగా మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను రీల్స్ రూపంలో చేసి, వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలన్నారు. ప్రతీ గ్రామంలో మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలతో డ్రగ్స్ వినియోగంపై ర్యాలీ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. విద్యా సంస్థలకు దగ్గరలో ఉన్న మద్యం దుకాణాలను తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపే షాపులను మూసివేయించాలని అధికారులు కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ పంచాయతీ వద్ద గల మైక్ సెట్ల ద్వారా గ్రామ గ్రామాన మత్తు పదార్థాలు, బాల్య వివాహాలు, మహిళల అపహరణ, బాల కార్మికుల నిర్మూలనలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలను నివారించడంలో సంబంధిత శాఖలు చేపట్టిన చర్యలపై కలెక్టర్ ఆరా తీసారు. మత్తు పదార్థాల నివారణపై జిల్లాలోని అన్ని విద్యా సంస్థలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఎస్.సి. ఎస్టీ, బిసి వసతి గృహాల పర్యవేక్షకులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి కూడా మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పీజీ, డిగ్రీ, నర్సింగ్, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాల, ఐటిఐ విద్యార్థులతో పాటు 10, 9వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజలకు తెలిసిన సమాచారాన్ని అందించేందుకు వీలుగా స్టిక్కర్లను ముద్రించి, బస్సులలో, ప్రముఖ కూడళ్ళల్లో అతికించాలని సూచించారు. ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా సేకరించే ప్రజాభిప్రాయ సేకరణలో శతశాతం సంతృప్తిగా ఉన్నట్లు స్పందన తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని పౌరులందరూ బాధ్యతగా వ్యవహరించేలా ఒక కార్యక్రమాన్ని రూపొందించి ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించాలని అన్నారు. రహదారి భద్రత నియమాలను కచ్చితంగా అందరూ పాటించేలా అవగాహన కల్పించాలని, పదే పదే తప్పులు చేసిన వారికి అపరాధ రుసుము విధించాలని అన్నారు. హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలను వివరించి, వాటిని వినియోగించేలా చైతన్యపరచాలని అన్నారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేయాలని అన్నారు. జిల్లాలో బాల్యవివాహాలు జరగరాదని, వివాహ వయసుకు ముందే వివాహం జరిపించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో జరిగే వివాహాల వివరాలు తెలుసుకొని, వివాహ వయసుకు ముందే జరిపించే బాల్య వివాహాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు. శుభలేఖలు ప్రింట్ చేసే ప్రింటర్లు, కళ్యాణ మండపాల యాజమాన్యాలు వధూవరుల వయసు నిర్ధారించుకొని వివాహాలు జరిపించాలని తేల్చిచెప్పారు. అలా కాకుండా వివాహాలు జరిపిస్తే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటిపై నిఘా ఉంచి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతీ ప్రభుత్వ శాఖ మత్తు పదార్థాల నివారణ, బాల్య వివాహాలు అరికట్టడం, బాల కార్మికులు నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పీఎం భారత్ స్కీం 2026 పోస్టర్లు, బ్రోచర్లు, స్టిక్కర్లను ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవ్ రెడ్డి పాల్గొని జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణా నివారణకపోలీస్, సమన్వయ శాఖల సహకారంతో చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.మనీషా రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా రవాణా అధికారి టి.దుర్గా ప్రసాద్, జిల్లా ప్రజా రవాణ అధికారి శ్రీనివాసరావు, బిసి వెల్ఫేర్ అధికారి ఇ.అప్పన్న, కార్మిక శాఖ సహాయ కమిషనర్ పి.సువర్ణ, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త డా. జి.నాగభూషణరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, జిల్లా డీ-అడిక్షన్ సెంటర్ రవి కుమార్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## క్యాన్సర్ వ్యాధి గ్రస్తునికి పద్మశాలి సంఘం 20 వేలు ఆర్థిక సాయం

తగరపువలస, ప్రజాస్వామ్యం గత కొంత కాలంగా తగరపువలస, రాజ వీధి కి చెందిన కొప్పల నాగభూషణ రావు బోన్ క్యాన్సర్ తో బాధ పడుచున్నాడు. ఇతనికి పద్మశాలి సంఘం యువకులు, పద్మశాలి సంఘం ద్వారా రూ.20,000/- (ఇరవై వేల రూపాయల) ఆర్థిక సహాయం పద్మశాలి సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర పద్మశాలి వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్, సెక్రటరీ కోసూరు శ్రీను మురళి, వైస్ ప్రెసిడెంట్ కోసూరు రాంబాబు, కొప్పల ప్రసాద్ రావు, కొప్పల కృష్ణ, తేడ్లపు చంటి, కోసూరు వెంకటేష్, గిడుతూరు మురళి, జీన్స్ రామారావు, చింతల సురేష్, కొప్పల పోతురాజు, బొజ్జ రమణ చేతుల మీదుగా మంగళవారం అందచేశారు. మానవత్వం చాటుకున్న దాతలు అందరికీ నాగభూషణం కుటుంబం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేసారు.



## జమ్మి చెరువు వాకర్స్ ఆందోళన

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం చుట్టుప్రక్కల అపార్ట్మెంట్ నుండి విడుదల అవుతున్న మురికి నీరు జమ్మి చెరువు పార్క్ గుండా ప్రవహించడం తో జమ్మి చెరువు పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు మంగళవారం పార్క్ వద్ద ఆందోళన చేపట్టారు. జమ్మి చెరువు పార్క్ లో మురుగు కాలువ పనులు జరుగుతుండగా ప్రక్కన ఉన్న అపార్ట్మెంట్ లో వాడుక మురుగు నీరు ఇందులో కి అనుమతి ఇవ్వడంతో ఇక్కడ ప్రతీరోజూ వాకింగ్, జాగింగ్ వ్యాయామం చేసేవారికి అసౌకర్యంగా ఉందన్నారు. అధికారులు సమస్యను అరికట్టేందుకు పరిష్కారం చేయకుండా ఇలా మురుగు నీటిని విడుదల చేయడం తో పార్క్ కు వచ్చే వారు అనారోగ్యం భారిన పడే అవకాశం ఉందని, తక్షణమే జీవిఎంసీ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ దత్తి ఈశ్వరరావు మాష్టర్, సంకురుభుక్త జోగారావు, ముంజేటి జగన్మోహన్ రావు, నక్కిళ్ళ వెంకటరావు, కనకల వెంకటరావు, స్థానికులు పాల్గొన్నారు.



## అవంతి లో ఇన్ఫోసిస్ రిక్రూట్మెంట్ టెస్ట్ కు విశేష స్పందన



తగరపువలస, ప్రజాస్వామ్యం ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యములో అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, తగరపువలస కళాశాల నందు ఇన్ఫోసిస్ కంపెనీ వారు డిగ్రీ అర్హత కలిగిన వారికి క్యాంపస్ రిక్రూట్మెంట్ టెస్ట్ ను ఈనెల 23 మరియు 24 తేదీలలో రెండు రోజులు పాటు నిర్వహించినారు. ఈ టెస్ట్ కు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వివిధ కళాశాల నుండి డిగ్రీ చదివిన విద్యార్థులు సుమారు 2854 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని, టెస్ట్ కు 2158 మంది హాజరైనారు. తుది ఫలితాలలో 193 అభ్యర్థులను ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యాసంస్థల చైర్మన్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బి మురళి కృష్ణ, డైరెక్టర్స్ డా. ఏ. చంద్రశేఖర్, ఎస్. విశ్వప్రసాద్, ప్లేస్మెంట్ అధికారులు పర్యవేక్షించారు.

## శాంతి భద్రతలు కాపాడటంలో రాజీ పడని భీమిలి సిఐ బి తిరుమలరావు




భీమునిపట్నం, ప్రజాస్వామ్యం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన మంగమారి పేట రిసార్ట్పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. భీమిలి సీఐ తిరుమల రావు ఆదేశాల మేరకు సదరు రిసార్ట్ కు 'హెచ్చరిక బోర్డు'ను ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా అసంఘిక కార్యకలాపాలు సాగుతుండటం తో స్థానికులు పోలీసులకు పిర్యాదు చేసారు. ఈ నేపథ్యంలో రిసార్ట్ యాజమాన్యం నిబంధనలు అతిక్రమిస్తే సీజ్ చేస్తామని బోర్డు ద్వారా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. సీఐ తిరుమల రావు మాట్లాడుతూ.. "పర్యాటకం పేరుతో అసాంఘిక పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, ప్రతి రిసార్ట్ యాజమాన్యం చట్టానికి లోబడి నడుచుకోవాలని, అన్ని రిసార్ట్ లపై నిరంతరం నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## సౌత్ జోన్ క్రీడల్లో భీమిలి పాలిటెక్నీక్ విద్యార్థినుల హవా



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం సౌత్ జోన్ రీజినల్ స్థాయి పాలిటెక్నిక్ క్రీడా పోటీలలో భీమిలి మహిళా పాలిటెక్నిక్ విద్యార్థినులు ప్రధమ స్థానం పొందారు. ఈ నెల 13, 14 తేదీలలో కేరళ రాష్ట్రం కొల్లాం జిల్లా లో నిర్వహించిన ఆల్ ఇండియా సౌతజోన్ నేషనల్ స్పోర్ట్స్ మీట్ నందు ఆంధ్ర రాష్ట్ర పాలిటెక్నిక్ ల టీం తరపున పాల్గొన్న ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ విద్యార్థినులు కుమారి సాయి జాహ్నవి సివిల్ ఇంజనీరింగ్, చెస్ విభాగం లోను, దేదీప్యా, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, షటిల్ బాడ్మింటన్ విభాగం లోను ప్రధమ స్థానం లో విజేతలుగా నిలిచారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్. మురళి కృష్ణ, ఇంచార్జి ఫిజికల్ డైరెక్ట్రెస్ డాక్టర్ శ్రీవిద్య, విభాగాధిపతులు డాక్టర్ రాజేశ్వరి, కాంతారావు, శ్రీధర్ కుమార్, వేణుగోపాల్ మరియు ఇతర అధ్యాపకులు వీరిని అభినందించారు.

## వంటింట్లో నూనె మంటలు

విజయనగరంకోట : పశ్చిమాసియా దేశాల యుద్ధం సెగ గ్యాస్ బండలపైనే కాదు వంటింటి సరుకులనూ తాకింది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికా సాగిస్తున్న యుద్ధం ప్రభావం విజయనగరం ఉమ్మడి జిల్లాపైనా పడుతోంది. ఇప్పటికే గ్యాస్ దొరక్క చాలా వరకు హోటళ్లు, టీస్టాల్స్ మూతపడిన విషయం తెలిసిందే. గృహ అవసరాలకు గ్యాస్ కోసం నానా ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా యుద్ధం ప్రభావంతో వంట నూనెల ధరలు అమాంతంగా పెరిగాయి. లీటర్ పామాయిల్ ధర రూ.150, సన్ఫ్లవర్ ఆయిల్ ధర రూ.185కు చేరింది. దీంతో సామాన్య ప్రజలు నూనెలు కొనుక్కోలేక అవస్థలు పడుతున్నారు. పొయ్యి కింద గ్యాస్కు, పొయ్యిపైనా వంటలకూ ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. పెళ్లిళ్ల, ఇతర శుభాకార్యాలు చేసుకుంటున్న తరుణంలో వంట నూనెల ధరలు పెరగడంతో ప్రజల గుండెల్లో నూనె మంటలు పుడుతున్నాయి. జనవరి నెలతో పోలిస్తే పామాయిల్, సన్ఫ్లవర్ ఆయిల్ రెండూ లీటరుకు 20 నుంచి రూ.30వరకు పెరిగాయి. గత నెలరోజులుగా చూసుకుంటే రోజుకి రిఫండ్, పామాయిల్ ధరలు పెరుగుతూ వస్తున్నాయి. హోల్ సేల్లో నెలరోజుల క్రితం ఫ్రీడమ్ సన్ఫ్లవర్ ఆయిల్ 15 లీటర్లు డబ్బా రూ.2500 ఉంటే ఇప్పుడు రూ.2630కు పెరిగింది. ఐదు లీటర్ల టిన్ను టిన్ నెలరోజుల క్రితం రూ.750 రూపాయలు ఉంటే తాజాగా అదే టిన్ రూ.865కు చేరింది. గోల్డ్ డ్రాప్ 15 లీటర్ల డబ్బా నెల రోజుల క్రితం హోల్సేల్లో రూ.2450 ఉంటే ఇప్పుడు రూ.2600 రూపాయలు అయ్యింది. రిటైల్లో రూ.2800 వరకు ధర ఉంది. పామాయిల్ విషయానికొస్తే ఒక లీటర్ ప్యాకెట్ గతంలో 110 రూపాయలకు దొరికితే ఇప్పుడు అదే ప్యాకెట్ 140 నుంచి 150 రూపాయలకు పెరిగింది, 15 లీటర్ల టిన్ను ధర నెలరోజుల క్రితం రూ.1800 నుంచి 1900 వరకు ఉండేది. తాజాగా రూ.2100కు చేరుకుంది. ఈ విధంగా యుద్ధ ప్రభావం సామాన్యుల ప్రజలపై పెను ప్రభావాన్ని చూపిస్తుంది.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022